విడిపత్రిక అణాన్నర.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

3159/6

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 18-1-1944 No. 243

ఆంధ్రులకు ప్రత్యేక రేడియో స్టేషను

తక్షణనిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలి

అంతవరకూ మద్రాస్ కేంద్రంలో ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రభుత్వానికి ఆంధ్రప్రజల విజ్ఞప్తి

"మద్రాస్ రేడియో కేంద్రంలో ఆంధ్రులకు ప్రస్తుతం ఉచితమైన ఆదరణ లభించడంలేదు. ప్రత్యేక రేడియోస్టేషన్ నిర్మాణం జరిగితే గాని నేటి అన్యాయాలు పూర్తిగా తొలగజాలవు. కాని అంతవరకూ మద్రాస్ రేడియోలో ఆంధ్రులకు ప్రత్యేకప్రాధాన్యం ఇవ్వాలి."

ఈ ప్రకారంగా ఆంధ్రదేశంలో పలు పట్టణములలో సంక్రాంతిపండుగనాడు తెలుగు ప్రజానీకం బహిరంగసభలు జేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినవి.

అనేకసభలలో ఆంధ్రుల కనీసకోర్కెల వివరణ జరిగింది. వాటిని తీర్చుటకు శ్రద్ధ వహించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేసినారు.

బెజవాడ ప్రముఖుల విజ్ఞప్తి

జనవరి 16:

బెజవాడరేడియో లైసెన్సుదారులసంఘం యాజమాన్యమున కౌలీపార్కులో జిల్లా కలెక్టరు రావుబహద్దూరు లక్కరాజు ... [illegible]

రాజమహేంద్రవరం

[illegible]

నూజివీడు

[illegible]

పోలీసులపై తిరుగబాటు

కోడిపందెపుల కోలాహలంలో ప్రజల సాహసం

ఏలూరు ప్రాంతంలో 'సంక్రాంతి సందడి'

ఏలూరు, జనవరి 16:

ఇక్కడికి 38 మైళ్ల దూరంలో వున్న ... సంక్రాంతి పండుగ సందర్భంలో నిన్న టిదినం కోడిపందెములు వేయుచున్న వారిని అరెస్టు చేయుటకు పోలీసువారు ప్రయత్నించారు. అయితే అక్కడచేరిన గుంపు పోలీసువారిపై తిరగబడి కొట్టడానికి ప్రయత్నించారనీ, అంతట రక్షకభటులు ఆత్మరక్షణకు తుపాకులు పేల్చిరనీ తెలుస్తూవుంది.

ఈ సంగతి తెలిసిన సబ్ డివిజనల్ మేజస్ట్రేటు రావుసాహెబ్ ... [illegible]

మదనపల్లి పౌరులకోర్కె

మండపేట సభ

మూడువారాల్లో లక్షజర్మన్లు హతులైనారు

వినిట్సా వద్ద భీకరసంగ్రామం

సోవియట్ విజృంభణ : జర్మన్ అధికార ప్రకటన

మాస్కో, జనవరి 17:

కీవురంగంలోని దక్షిణభాగంలో మంచు గడ్డలతో కప్పబడియున్న నదుల భూముల మీద యుద్ధ మతితీవ్రముగా జరుగుచున్నది. నెమిరోవునుండి ఉమానువరకు విస్తరించిన 70 మైళ్ల యుద్ధరంగములో ఉభయపక్షముల సేనలు ఘోరముగా పోరాడుచున్నవి. వినిట్సాకు తూర్పుగా జరుగుచున్న యుద్ధము అతిదారుణముగా నున్నది. ... 1,10,000 మంది జర్మనులు ... 10,000 మంది మరణించిరి. [illegible]

ఆంగ్లో_జర్మన్‌పెద్దల రహస్య సమావేశం

రష్యాపత్రికవార్త నిజం కాదని బ్రిటిష్ ప్రకటన

లండన్, జనవరి 17:

[illegible]

పశ్చిమరంగానికి సన్నాహాలు

ఐసెను హోవరుగారి ధైర్యోత్సాహం

లండన్, జనవరి 17:

[illegible]

గుంటూరు కౌన్సిలు హెచ్చరిక

రష్యా అంగీకరిస్తే అమెరికా మధ్యవర్తిత్వం

పోలెండ్_రష్యా తగాదా : కార్డెల్‌హల్ ప్రకటన

పోలిష్ ప్రభుత్వంతో రాజీలేదని సోవియట్ నిర్ణయం

వాషింగ్‌టన్, జనవరి 17:

[illegible]

పోలెండు ప్రభుత్వం వల్లనే పోలెండుతో రష్యాకు రాయబార సంబంధం లేకుండా పోయింది.

పైజెప్పినసందర్భ పరిస్థితులలో రష్యాతో సౌమ్యంగా సఖ్యతగా ఉండడానికి పోలెండు ప్రభుత్వం సంకల్పించుట లేదనేఅభిప్రాయం రష్యాకు కలుగుచున్నది.

ధాన్యం కంట్రోలు తహశీల్దార్ కేసు

సెషన్సుకోర్టులో బెయిలు నిరాకరణ

[illegible]

కమ్యూనిస్టులపై కేసు

బెజవాడ కొట్లాటల పరిణామం

[illegible]

ప్రజల జీవితప్రమాణం హెచ్చించాలి

బ్రిటిష్, అమెరికన్ ఆర్థికవిధానాల లక్ష్యం

యుద్ధానంతర చలామణి విధానంపై

ఆర్థికసభ్యుని ప్రకటన

యుద్ధానంతర పునర్నిర్మాణ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17:

ఆర్థికశాఖసభ్యుడైన సర్ జర్మి రెయిస్‌మెనుగారు యుద్ధానంతర చలామణి విధానమునుగూర్చి జనరల్ పాలసీ కమిటీలో (యుద్ధానంతర పునర్నిర్మాణము) చర్చ ప్రారంభించుచు యిట్లు చెప్పిరి:—

ద్రవ్య చలామణి విషయమై అమెరికా, బ్రిటనులు తయారుచేసిన విధానములపై ప్రభుత్వమువారు తమ అభిప్రాయముల నింకను నిర్వచింపలేదు. త్వరలో నిర్వచింపవలసి వచ్చును గనుక యిప్పుడీ చర్చ జరుగవలెనని మేము కోరితిమి. ఇందు విషయమై మిత్రమండలిలో చేరియున్న యితరదేశము లేవిధముగా నిర్ణయములుచేయునో ఆవిధముగానే భారతదేశము గూడ నిర్ణయములు చేయదగునను ఊహపై ఈచర్చలు జరుగును.

అంతర్జాతీయ "మానిటరీ యూనియను"

ఈ స్కీముల ఉద్దేశ్యము స్పష్టముగానే యున్నది. వివిధజాతులవారు ఒకరు యింకొకరికి ఇవ్వవలసిన ద్రవ్యమును చెల్లించు పద్ధతుల విషయమై సలహానొసంగుట, వివిధ దేశముల కొనుగోలు శక్తిని హెచ్చించుట, చలామణి విషయమున విషమస్థితు లేర్పడకుండచేయుట, అంతర్జాతీయ వాణిజ్యమును పెంపొందించి, ప్రజలజీవిత ప్రమాణమును హెచ్చించుట ఈ స్కీముల ఉద్దేశ్యమై యున్నది. స్వతంత్రముగా మారకపురేట్లను మార్చుహక్కు నవి తగ్గించుచున్నవి. అవసరమైనప్పుడు వివిధ దేశములవారు అంతర్జాతీయ కంట్రోలును, సలహాను అంగీకరింపవలెనని అవి కోరుచున్నవి.

స్టర్లింగు నిలువలు

స్టర్లింగు నిలువలను కూడబెట్టినది ఒక్క భారతదేశము మాత్రమేకాదు. ... [illegible]

సర్ జ్వాలా ప్రసాద్ శ్రీవాస్తవ ఉపన్యాసము

... జనరల్ పాలిసీకమిటీలో నుపన్యసించుచు సర్. జ్వాలాప్రసాదు శ్రీవాస్తవాగారు చెప్పిరి. ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుటకిదివరకు గైకొనబడిన చర్యలను ఆయన వివరించిరి.

స్పెయినుకు బ్రిటను ఆధిక్షేపణ

లండను, జనవరి 17:

రాయిటరు రాజ్యాంగరిపోర్టరు యిట్లు తెలుపుచున్నాడు:— మాడ్రిడ్ యందలి బ్రిటిషు రాయబారి సర్ శామ్యూలు హోరుగారు స్పెయిను విదేశాంగమంత్రి కౌంటు జార్డానిగారిని గత ... [illegible]

స్మారకార్థము

శ్రీ కొన్నలగిన్తి మల్లువరాజుగారు

1944 సం॥ జనవరి 10 వ తేదీన ఉదయం 8-30 గంటలకు ఆకస్మికముగా హృదయబలన మాగిపోయి, తమ 61 వ ఏట మచిలీపట్టణములో దివంగతులైరి. వీరు 1883 వ సం॥ ఫిబ్రవరిలో తూర్పుగోదావరిజిల్లాలో జననమందిరి. ఉచ్ఛమైన విద్యార్హతను గడిచి ఎల్. ఎఫ్. ఇంజనీరింగు శాఖలో ప్రవేశించిరి. పది సంవత్సరములుపైగా జిల్లాబోర్డు ఇంజనీరుగా పనిచేసి, 1938 సం॥లో ఉద్యోగమునుండి విరమించిరి. వీరు ఏపనిచేయుచుండినను తమ క్రింది ఉద్యోగులకు, కంట్రాక్టర్లకు ఆదర్శముగా నుండిరి. వాల్లెల్ల మల్లువరాజుగారి ఉత్తమాదేశముల ననుసరించి నడచుకొనిరి. వీరు తమ ధర్మమును నిర్వర్తించుటలో న్యాయమార్గమునే అనుసరించుచు, మిక్కిలి శ్రమపడి పనిచేయువారని, ప్రతిష్ఠబొందిరి. వీరు పని చేసినచోట్లలో రహదార్లు అభివృద్ధిజెంది సక్రమముగా నుండుటకు వీరే ముఖ్యకారణభూతులైయుండిరి.

వీరికి విద్యావ్యాసంగమున్న మంచి అభిరుచి. సంస్కృతము, తెలుగు, ఇంగ్లీషులలో వీరికి మంచి పాండిత్యము గలదు. ఈమధ్యనే జేన్ ఆస్టిన్ వ్రాసిన "ప్రైడ్ అండ్ ప్రెజుడైస్" "Pride and Prejudice" అను నవలను తెనిగించిరి.

[illegible]

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బ॥ నవమి 1944 సం॥ జనవరి 19 బుధవారం

బ॥ న తె 6-13 స్వాతి ఉ॥ 11-17 వర్జ్యం తె 5-5 ల 6-43 కు.

బ॥ దశమి జనవరి 20 గురువారం

సవిస తె 6-1 విశా ఉ॥ 11-49 వర్జ్యం రా 3-56 ల 5-31 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య బ॥ అష్టమి మంగళవారము

వాణిజ్య శృంఖలాలు

సంగ్రామము ముగింపు ఇంకను దూరముగనే యున్నను, సముద్ర రహదారులకు ప్రమాదములు తగ్గుటచే, బ్రిటను-అమెరికా లపుడే తమ తమ విదేశీయ వాణిజ్యముల నభివృద్ధిపరచుకొనుటకు పోటీపడుచున్నవి. అమెరికా ప్రభుత్వ...

[illegible]

...వరకు నున్నది. తమ కురానలసిన సొమ్మునంతను ఈ విధముగ ఒక్క ఆ సామను నష్టనే పెట్టుబడిచేయుట అరిష్టదాయక మనియు, ప్రమాదకర మనియు అందుచే అమెరికా మొదలగు నేశ్వేర దేశములలో ఆ యూ దేశముల చలామణిలో నిలువచేయవలెననియు భారతీయులు మొదటినుండియు దెలుపుచుండిరి. బ్రిటిషు చలామణిలో నిటుల నిలువ చేయుటవలన (1) ఈ మొత్తమును తీర్చవలసివచ్చినపుడు బ్రిటను కష్టపడు ననియు, (2) భారతీయులు తమకు ప్రీతైన దేశములనుండి సరకుల దిగుమతి చేసుకొనుటకు వీలుండ దనియు, భారతీయుల ఆక్షేపణలు.

ఆ యాక్షేపణలు ఇపుడు నిజమైనవి. అమెరికా వర్తకు లీ దేశమునకు కొన్ని వస్తువుల దిగుమతి చేయదలచిరి. అది అవసరమైనదని భావించి, భారతీయ వర్తకులు వానిని దిగుమతి చేసుకొన గోరుచున్నారు. కాని ఈ దిగుమతులకు డాలరు నాణెములలో సొమ్ము చెల్లించవలసి వచ్చినపుడు భారత దేశపు సొమ్మును తమ గుప్పిటయందుంచు కొనియున్న బ్రిటిషు ప్రభుత్వము వద్దకు వెళ్లవలసివచ్చుచున్నది.

[illegible]

రాజమండ్రి మున్సిపాల్టీ 'అసాధారణ' సమావేశం

సభను నిలుపుదలచేయ సభ్యుల ఆతురత

రాజమహేంద్రవరం, జనవరి 16:

"అనేక ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. బడ్జెటును ఆమోదించాలి. ఈ పని వెంటనే జరగాలి అని ప్రభుత్వంనుంచి ఉత్తరువులు వచ్చినాయి." అని కమిషనరు నర్సారెడ్డిగారు విజ్ఞప్తిచేస్తూ ఉన్నా, సమావేశాన్ని వాయిదావేయడానికి మునిసిపల్ సంఘంవారు తీర్మానించి సమావేశం ప్రారంభంకాగానే ముగించివేసినారు.

నిన్న సాయంకాలం మ్యూజియంహాల్లో శ్రీ గ్రేట్ రా॥ సా॥ చుక్కా అప్పలస్వామి శెట్టిగారి అధ్యక్షతను మునిసిపల్ సంఘసభ సమావేశమయింది. వెంటనే సభను నిలుపుదల చేయవలసిం దని ఎర్రం పార్థసారథిగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. డా॥ రెబ్బాప్రగడ సుబ్బారామయ్య, ఉండవిల్లి శంకర కోటీశ్వరరావుగార్లు బలపరిచారు.

అజ్జెర్ను చేయవద్దని కమీషనర్ గారు, రా॥ అప్పలస్వామిగారు కోరారు.

సభ అజ్జెర్ను అయిందని చెప్పి చెయిర్మెన్ గారు వెళ్లిపోయారు. (స్వ. వి.)

మచిలీపట్నంలో కట్టెలు లేవు

సరకుతోట ఆసాములకు కలెక్టరు యుత్తరువులు

[illegible]

తుంగభద్రానదిలో ఆకస్మిక దుర్మరణం

7 గురు స్త్రీలు యిద్దరు బాలురు మరణించిరి

[illegible]

కరువు బత్తెముల హెచ్చించాలి

[illegible]

అర్జంటైనాలో భూకంపం

[illegible]

కట్టెల రేషనింగు త్వరగ రావాలి

మేయరు సివిలు సంఘు తీర్మానం

మదరాసు, జనవరి 18:—

నిన్న సాయంకాలం మేయరు కార్యాలయమందు మేయరు డా॥ నియంత్రణ... జరిగిన సివిలు ఆసోసియేషను సభలో మదరాసు నగరంలో కట్టెల రేషనింగు త్వరలో అమలు జరపాలని ప్రభుత్వమును కోరుచు తీర్మానించబడెను.

[illegible]

మామిడిపూడి వెంకటరంగయ్యగారు

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉత్తరువు

[illegible]

స్వాతంత్ర్య దినోత్సవం

బెంగళూరులో నిషేధం

[illegible]

రాజప్రతినిధి-నాయకులసమావేశము

జిన్నాను కలిసికోన వచ్చును

బొంబాయి, జనవరి 17:—

బెంగాలు సున్నను దేశము ప్రాంతములలో ఆహారధాన్యముల సేకరణవిషయమై ... ప్లానులు ... చేతను, కలకత్తాలో రేషనింగు ప్రారంభింపబడియుండుటచేతను యికమీద వైస్రాయి ప్రభువు భారత రాజకీయస్థితి విషయమై శ్రద్ధవహించుచున్నారని చెప్పుచున్నారు.

దేశటనమందు రాజప్రతినిధి కొన్ని రాష్ట్రములలో పర్యటనసందర్భమున కాంగ్రెసుతో సంబంధములేని నాయకులతో రాజకీయ స్థితిగతుల విషయమై చర్చించుచునని తెలియుచున్నది. ... రాజప్రతినిధి లక్నోలో సర్ తేజబహద్దూర్ సప్రూగారితో మాట్లాడును. ... నాయకులతో సంభాషణలు జరుగును.

ఫిబ్రవరి 17 వ తేదీ ఢిల్లీలో ప్రారంభమగు కేంద్రభారత శాసనసభలో రాజప్రతినిధి రాజకీయ పరిస్థితులనుగూర్చి విపులముగా ముచ్చటింపవచ్చునని తెలియుచున్నది.

బరోడామహారాజు వివాహ సంచలనం

బరోడా మహారాజా ప్రతాపసింగు గైక్వారుగారు, పిఠాపురం మహారాజాగారి 3 వ కుమార్తెను వివాహమాడినవార్త యిటీవల ప్రకటింపబడినది. అతనికి 36 సం॥లు. 1919లోయిపుడున్న పట్టమహిషి, శాంతాదేవి ...

[illegible]

అయ్యంకి కొల్పుల వివరాలు

[illegible]

50 జూదరుల అరెస్టు

[illegible]

పారిశ్రామికాభివృద్ధికి 15 సం॥ల ప్లాను

దేశాదాయము 3 రెట్లు హెచ్చుటకు సూచనలు

బొంబాయి, జనవరి 17:

పలుకుబడికల భారత పారిశ్రామికులు కొందరు భారత పారిశ్రామికాభివృద్ధికై ఒక ప్రణాళిక తయారుచేసియున్నారు. ఈ ప్రణాళికను అమలుచేయుచో 15 సంవత్సరములలో భారతదేశప్రజల జీవితపరిస్థితులు సంపూర్ణముగా మారిపోవును. సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసు, జే. ఆర్. డి. టాటా, జి. డి. బిర్లా, సర్ ఆర్దెషిర్ దలాల్, సర్ శ్రీరామ్, కస్తూరిభాయ్ లాల్ భాయ్, ఏ. డి. ష్రాఫ్, డా॥ జాన్ మత్తయిగారల సంతకములతో ఓక ప్రణాళిక ప్రచురింపబడినది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, జనవరి 18:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు

,, ఆఫీసురకం	69-2-0	70-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌను గలది 1-కి చెక్కురకం	159-0-0	160-0-0
ఎక్సు పెల్లర్ సేల్సుటాక్సుతో సహా రూ.		165-0-0
కొంకాయనూనె 38 పౌను గల డబ్బా 1-కి		18-12-9
కొబ్బరి కాయలు (సిలోను రకం)		
,, 1100 కి రు	130-0-0	150-0-0
రెండోరకం కొచ్చినా చేరి	95-0-0	105-0-0
ఆముదము (మిల్ డెలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌను గలది 1-వ రకం		212-0-0

చక్కెర

కాన్పూరు	45-15-3	47-1-0

బంగారు, వెండి

సవరను 1-కి	(టోకు ధర)	49-6-6
సవరను 1-కి	(చిల్లర ధర)	49-7-6
పెట్టా బంగారు	తులం	71-8-0
గోల్డు మూసా తు 1-కి		71-2-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	120-0-0
తులంవెండి	1-కి	1-4-0

లోహపుమార్కెటు

ఇనుము కమ్మిచీలలు 1″	రూ.	1-10-0
2″ నుండి 3″ పౌను 1-కి		1-0-0
3″ నుండి 6″ పౌను		1-0-0

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.